ఫౌండేషన్ ప్రచురణ

ప్రజా

# ప్రభాతం

విభిన్న విశ్లేషణల సమాహారం

ప్రారంభ సంచిక

నవంబర్ - 2013

బులిటెన్ - 1



రాహుల్ వర్సెస్ మోడి




రావూరికి వ్యాస నివాళి

రాహుల్ సుబ్రమణ్యం ఫౌండేషన్

**కథల పోటీ**

వివరాలు

లోపలి పేజిలో...



☎ : 08594 - 202099

Education for reformation

RAHUL INSTITUTIONS

Engg • B.Pharm • MCA • MBA

CHIRALA | BERHAMPUR | BANGALORE

Papaipalem Road, Kothapet, CHIRALA, Prakasam Dist., A.P.

సంపుటి :1 సంచిక :1

ప్రజా ప్రభాతం



**ప్రధాన సంపాదకులు**

పి. శ్రీనివాస్ గౌడ్

**సంపాదకవర్గం**

అరసవిల్లి కృష్ణ
సజ్జా వెంకటేశ్వర్లు
కె.వి. రమణారెడ్డి
సాహిత్య ప్రకాష్
మౌనశ్రీ మల్లిక్
పద్మకళ
మాలతి
అలెగ్జాండర్
గోవిందురాజు సుభద్రా దేవి

**గౌరవ సలహా మండలి**

అద్దేపల్లి రామ్మోహనరావు
సాగర్ శ్రీరామకవచం
వడలి రాధాకృష్ణ
కోట పురుషోత్తం
డా॥ నూకతోటి రవికుమార్

: ప్రచురణ :

ఫౌండేషన్

చిరునామా

ఎడిటర్, ప్రజా ప్రభాతం
డోర్ నెం. 16-19-16/1,
రైస్ మిల్లు ఎదురు, స్వర్ణ గేటువద్ద,
చీరాల - 523155 :: ప్రకాశంజిల్లా
9949429449
email: srinivasgoud2007@gmail.com

పత్రికలో ప్రచురించిన రచనలు,
వ్యాసాలు విధిగా పత్రిక అభిప్రాయాలే కానక్కర్లేదు

*Design : Shawn Koti*

సంపాదకీయం....

# ప్రజాస్వామ్య పరిమళ సుగంధం కోసం

## ప్రజా ప్రభాతం

**తుం**చినా సరే, పూలు స్త్రీల సిగలో పరిమళ భరితంగా విరిసినట్టు, ప్రజలు కూడా అంతే. ఎంత వంచించినా ఏదో నమ్మకంతో, ఆశతో నాయకులను అందలాలు ఎక్కిస్తారు. ప్రజా ప్రతినిధులుగా చట్టసభల్లో నిద్రపోతూ సెల్‌ఫోన్‌లో బూతు బొమ్మలు చూస్తూ సభల గౌరవాన్ని కించపరిచినా, ప్రజలు నాయకుల్ని ఎన్నడూ అవమానపరచలేదు. ప్రజాస్వామ్యం భంగపడుతున్నప్పుడు కూడా త్రివర్ణ పతాకాన్ని గుండెలనిండుగా నింపుకునే జనం, పస్తులతో కాలం ముసురుతున్నా సరే, దేహాన్ని దేశంగా భావించి కష్టించి, ఉత్పత్తులు పెంచే జనం కళ్ళల్లో కొత్త వెలుగులు పూయించాలని 'ప్రజాప్రభాతం' తొలి అడుగు వేస్తున్నది.

మట్టి మనుషుల ఇళ్ళముందు సంక్రాంతి ముగ్గులాగా నవ్వులు పూయించాలని ఆడపడుచుల హృదయాల్లో సమానతా దీపాలు వెలిగించాలని, పసిపిల్లల చేతులకందేలా ఇంద్ర ధనస్సులను సృష్టించాలని, అచ్చమైన మనిషి కంటివెలుగులా లోకాన్ని పరిచితం చేయాలని ప్రజా ప్రభాతం మీ చేతుల్లోకి నెలల పాపాయిలా వస్తున్నది. ఎంతో మంది నిష్కల్మష మనస్కులు, ప్రజాస్వామిక శక్తులు ఈ అక్షరాలకు కాచుకోవడం ద్వారా కల్లలులేని ఎల్లలు దాటని ప్రపంచాన్ని పాఠక లోకం ముందు ఆవిష్కృతం చేయటం 'ప్రజా ప్రభాతం' అభీష్టం.

వివాదాలను వాదంగా విరజిమ్మలేం. వంచనలని నిజాలుగా ప్రజల మనః ఫలకాలపై ముద్రించలేం. మరీ ముఖ్యంగా అక్షరాలను వ్యాపారంగా కుదించలేం. శాస్త్ర విజ్ఞానం, సాహిత్యం, రాజకీయం, ఆటలు, యువత, మహిళ, కళలు, ఆప్యాయతలు, కలబోతలతో 'ప్రజా ప్రభాతం'ను ముచ్చటగా తీర్చిదిద్ది పాఠకులకు అందించాలనుకుంటున్నాం. ప్రతి పేజీని మానవసంబంధాల బడిలో దిద్దిన అక్షరంగా మలచి అందిస్తామని హామీ ఇస్తున్నాం.

ప్రజాస్వామ్య పరిమళభరితమైన సుగంధాన్ని పరివ్యాప్తం చేస్తూ సమున్నత మానవతా విలువల్ని నెలకొల్పడం 'ప్రజా ప్రభాతం' లక్ష్యం.

**ఎల్లవేళలా మీ తోడ్పాటు కోరుతూ...**

**ప్రజా ప్రభాతం**

ముఖచిత్ర సౌజన్యం : అంతర్జాలం

లోపలి చిత్రాలు : అలెగ్జాండర్
8885842214

# ఉదయస్వరం



- శైలజామిత్ర
9290900879



తలుపు తెరవగానే
గ్రీటింగ్ కార్డులా చెట్టు
ఆహ్వానం పలుకుతోంది!
పూలన్నీ అక్షరాల్లా
ఉదయానికి స్వాగతం చెబుతున్నాయి

ఉదయం ప్రతిరోజు
కొత్త ఊహల్ని జతచేసుకుని
పాతరూపాన్ని
మనకు జ్ఞాపకంగా ఇస్తూ వస్తుంది!

కొత్త అద్దంలా ఆకాశం
మెరిసిపోతూ
తన చుక్కల చీరను మార్చుకుంటూ
సూర్యుని రాకకై
ఎదురుచూస్తుంటుంది!

శూన్యంలో చక్కర్లు కొడుతున్న గ్రహాలు
పాతవే అయినా
ఏరోజుకారోజు
కొత్త అర్థాల నగిషీలను
అలంకరించుకుంటుంది.

కాలానికి, కలానికి
సోదర సంబంధం ఉంది
నదికి ఇరు తీరాల్లా
ప్రకృతి దృశ్యం, సమాజ చైతన్యం
జతపడి
మనిషి కొత్త కలలకు
అందమయిన రూపాన్నిస్తుంది!
జీవిత పుస్తకంలో
రోజువారి రహస్యాలు
కొండరాళ్ళ మధ్య దాగిన జలాల్లా
గుండె గొంతులోని స్వరాల్లా
సమయం చూసుకుని
బయటకు వస్తాయి.
గట్టును దాటలేని ఆశలు మాత్రం
ఆలోచనల నదిలోనే
కొట్టుమిట్టాడుతుంటాయి.

బోధనలెందుకు?
త్యాగం చాలు కదా అనుకుంటూ
ఎవరూ ఏమీ అడగకుండానే మేఘం
అందరికీ ఆనందాన్ని ఇస్తోంది!

రవిచంద్రులు
రాత్రి కవాటాల్ని తెరుస్తూ
కిరణాల అశ్వాన్ని అధిరోహిస్తూ
కవితగా మారి
కవిహృదయంలోకి చేరిపోతాయి!

గాలి ప్రశ్నిస్తుంది
ప్రవాహరూపం నిలదీస్తుంది
మానవీయ ముద్రతో
అతి సున్నితమయిన
క్షణాల్ని తట్టిలేపితే
ఏ దిశ అయినా సరే
ప్రకృతిలో ఏకమవుతుంది!!

ఉదయస్వరం
నడకకూ, నడతకు కాదు
మౌనంలో చేతనంలా
అద్దంలో వాస్తవ ముఖబింబంలా
అనుభూతికి అక్షర రూపం!!

# రెక్కలు

- మోపిదేవి రాధాకృష్ణ
98493 49516



అక్షరాలన్నీ
నీ సొంతమే
అనుకుంటే
అవివేకం -

ఒక్క పూవునే ముద్దాడదు
సీతాకోక

పత్రాలన్నీ
క్షుణ్ణంగా
పరిశీలించాకే
ఇంటికి శ్రీకారం

రక్షిత కొమ్మమీదే
పక్షిగూడు

నీతో
చెప్పులు
చెప్పవ్
అరగిపోయామని

మూగవేదనే
సడలే నాడుల భాష.

# పదార్థం

- చైతన్య
9010978808

ఒకప్పుడు -
నేనో ఘన పదార్థాన్ని

కొన్నాళ్ళకి -
నేనో ద్రవ పదార్థాన్ని

చివరికిప్పుడు -
నేనో జడ పదార్థాన్ని

వ్యాస ప్రభాతం

# రాహుల్ వర్సెస్ మోడి



- డా॥ నూకతోటి రవికుమార్
98481 87416



సొహ్రాబుద్దీన్ ఎన్‌కౌంటర్ కేసులో ముద్దాయిగా జైలు ఊచలు లెక్కించిన గుజరాత్ మాజీ హోంమంత్రి, మోడీ రైట్ హేండ్ అమిత్ షా చేసిన వ్యాఖ్యానాలు రాహుల్‌గాంధీనే కాదు, ఆయనకు ఓటేయాలనుకునే వారినీ కించపరుస్తున్నాయి. రాహుల్ ముద్దపప్పు లాంటివాడని, ఆయనకు ఓటేసే వారూ అలాంటి వారేనని, ఇటు ప్రజలనే కాదు, మంచి పోషక విలువలున్న 'పప్పు' అనే ఆహార పదార్థాన్నీ ఆయన అవమానించారు. ఇక మోడీ ప్రధానిగా ఉండే దేశంలో తానుండలేనని యు.ఆర్.అనంతమూర్తి లాంటి ప్రఖ్యాత రచయితలు వ్యాఖ్యానిస్తున్నారు. గుజరాత్‌లో అభివృద్ధి వెలిగిపోతుందంటూ, దేశాన్ని అదే పంథాలో మోడీ నడిపిస్తాడంటూ బిజెపి నాయకులు ఊదరగొడుతున్న ప్రచారం దేశమంతా నిండిపోతుంటే, గుజరాత్‌లో ఏ నేలను తవ్వినా మైనార్టీ ముస్లిం ప్రజల పుర్రెలు వెలికివస్తాయని హక్కుల ఉద్యమకారులంటున్నారు.

ఏమైతేనేం, 2014 ఎన్నికలు యువరాజుగా తనను తాను తీర్చిదిద్దుకోలేకపోతున్న రాహుల్‌కు, మతోన్మాదిగా ముద్రపడిన మోడీకి మధ్య జరుగుతున్నట్టుగా ప్రచారం జరుగుతున్నది. ఇక రాహుల్ ఇటీవల చేస్తున్న ప్రకటనలు యువత మీద, దళితుల మీద ప్రభావం చూపుతున్నాయి.యువత దేశ భవిష్యత్తును మార్చటానికి కంకణబద్ధులు కావాలని, దళితులు గ్రామాలు విడిచి ఉపాధుల కోసం పట్టణాలకు వలస వెళ్లిపోవాలంటున్నారు. నిజానికి రాహుల్ అన్న ఈ మాటలు పచ్చి వాస్తవాన్ని బహిర్గతం చేస్తాయి. ఉన్న ఊరిలో ఆకలి కడుపులు తప్ప ఆస్తులు, ఆత్మగౌరవం లేని పల్లెటూళ్లలో దళితులు ఉండాల్సిన అవసరమేంటని అనిపిస్తున్నప్పటికీ గ్రామాల్లో దళితులకు ఏమీ లేకుండా చేసిన 66యేళ్ళ స్వాతంత్ర్యంలోని డొల్లతనాన్ని కూడా తెలుసుకోవాలి.

1997 ఎన్నికల తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మక ఎన్నికలుగా 2014 ఎన్నికలు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చలోకి వస్తున్నాయి. బిజెపి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థిగా అన్ని అవాంతరాలనూ తట్టుకుని ముందుకు వచ్చిన పేరు మోడీ. కాంగ్రెస్ కూడా తమ తరఫున రాహుల్‌ను ప్రధాని అభ్యర్థిగా వెల్లడించింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులో ఉన్న దేశాలలో ఇది సాధారణంగా జరిగే ప్రక్రియ. బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడాలలో ఈ సంప్రదాయం అమలులో ఉంది. స్థానిక ఎన్నికల సందర్భంలోనే ఆయా రాజకీయ పార్టీలు ముందస్తుగా ప్రధాని అభ్యర్థి పేరును వెల్లడి చేస్తాయి. తద్వారా స్థానిక ఆమోదం నుంచి పిఎం అభ్యర్థిని ఎంపిక చేస్తారు. బ్రిటన్‌లో 2010 ఎన్నికల్లో ఇలా స్థానికంగా ఎంపికై, పేరు తెచ్చుకున్న డేవిడ్ కేమరూన్ ఆ తర్వాత ప్రధాని అయ్యారు. ఇటువంటి విధానం వల్ల మూడు రకాల ప్రయోజనాలు ఉన్నాయి. 1)ఓట్ల శాతం పెరగటానికి ఇది ఉపకరిస్తుంది. 2) రాష్ట్రాల స్థాయిలో పొత్తులు కుదరటానికి ఇది ఉపకరిస్తుంది. 3) పోలింగ్ సర్వేలు నిర్వహించుకోడానికి, తద్వారా ముందస్తు సర్వేల ఫలితాల ద్వారా జనాన్ని ప్రభావితం చేయటానికి కూడా ఉపకరిస్తుంది.

2009 లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా 18.80శాతం ఓట్లు సాధించిన బిజెపి 116 ఎంపి సీట్లు సాధించింది. ఇక కాంగ్రెస్ 28.55శాతం ఓట్లు సంపాదించి 206 సీట్లు సాధించింది. ఇదిలావుంటే, బిజెపి ప్రతియేటా తన ఓటింగ్ శాతాన్ని కొద్దికొద్దిగా పెంచుకుంటూ ప్రయాణిస్తున్నది. ఒక సర్వే ప్రకారం 2014లో జరగనున్న 16వ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, దాని అనుబంధ పక్షాలూ, కాంగ్రెస్, దాని అనుబంధ పక్షాలూ సాధించే సీట్లు ఈ క్రింది విధంగా ఉండే అవకాశం ఉంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2317**

* * *